క్లుప్తంగా

గట్టుప్పల తహసీల్దార్‌గా లావణ్య

చండూరు(గట్టుప్పల) : గట్టుప్పల మండల తహసీల్దార్‌గా లావణ్య గురువారం బాధ్యతలు చేపట్టనున్నారు. ఇక్కడ పనిచేస్తున్న దేవులపల్లి వెంకటేశ్వర్లు మర్రిగూడ మండలానికి బుధవారం బదిలీపై వెళ్లారు. లావణ్య హైదరాబాద్ నుంచి గట్టుప్పలకు రానున్నారు.

రాజ్యాంగ గ్రంథాన్ని ఉచితంగా అందించాలి

రామగిరి(నల్లగొండ) : ప్రతి పౌరుడికి భారత దేశ రాజ్యాంగ గ్రంథాన్ని ఉచితంగా అందజేయాలని కోరుతూ దళిత సమాజ్ పార్టీ నాయకులు బుధవారం తిప్పర్తి తహసీల్దార్ కృష్ణయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వంశీ మహారాజ్, రవి, దినేష నవీన్, నరేష్, శశి, రమేష్, ఏకలవ్య, వినోద్, హరీశ్, అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరినీ దళిత బంధుకు ఎంపిక చేయాలి

చిట్యాల : పార్టీలకు అతీతంగా జిల్లాలో అర్హులైన దళితులను దళిత బంధు పథకం లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. చిట్యాలలో బుధవారం జరిగిన పీఆర్‌పీఎస్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు పదివేల కోట్ల నిధులు కేటాయిస్తే దళిత కుటుంబాలందరికీ లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఈ సమావేశంలో నాగిళ్ళ యాదయ్య, గారె శ్రీహరి, బర్రె సంజీవ, రెడపాక లక్ష్మీ, పందుల మహేష్, మేడి రామలింగయ్య, యాకాల రమేష్, పోకల అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

రామగిరి(నల్లగొండ): ఎన్జీ కళాశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బుధవారం ఆలూమ్ని అసోసియేషన్, కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు అందజేశారు. విద్యావేత్త ఎం వీ.గోనారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఘనశ్యామ్, ఆలూమ్ని అసోసియేషన్ అధ్యక్షుడు సుంకరి రాజారామ్, ప్రధాన కార్యదర్శి బోనగిరి దేవేందర్, ఫిజికల్ డైరెక్టర్ మల్లేష్, అధ్యాపకులు, లయన్స్ క్లబ్ మెంబర్ అంజిరెడ్డి పాల్గొన్నారు.

ఇమామ్ ఖాన్ సేవలు చిరస్మరణీయం

నార్కట్‌పల్లి : ఆర్టీసీ మాజీ ఉద్యోగి, సీఐటీయూ నేత ఇమామ్ ఖాన్ సేవలు చిరస్మరణీయం అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన ఇమామ్‌ఖాన్ అనారోగ్యంతో బాధపడుతు బుధవారం మృతి చెందాడు. జూలకంటి రంగారెడ్డి సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డితో కలిసి ఇమామ్‌ఖాన్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. పార్టీ జెండా కప్పి జోహార్లు అర్పించారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ హాశం, ఎండీ సలీం తదితరులున్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

శాలిగౌరారం : ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని నల్లగొండ ఆర్డీఓ జయచంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఐకేపీ, పీఏసీఎస్, ఎన్‌డీసీఎంసీల ఆధ్వర్యంలో మండలంలో ఇప్పటివరకు జరిగిన ధాన్యం కొనుగోలు, నిల్వ ఉన్న ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ లారీల కొరత అధికంగా ఉన్నందున రైతులు ట్రాక్టర్ల సహాయంతో రవాణా చేసేందుకు ప్రభుత్వం అనుమతించినట్లు తెలిపారు. అనంతరం మండలంలోని వల్లాల గ్రామంలో గల పార్‌బాయిల్డ్ రైస్‌మిల్‌ను ఆర్డీఓ సందర్శించారు. సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, సహకార అధికారి సురేశ్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ సమ్మెలోకి జూనియర్ కార్యదర్శులు

మర్రిగూడ : ప్రభుత్వ ఆదేశాల మేరకు నాలుగు గ్రామపంచాయతీల పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరుతున్నామని స్థానిక ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావుకు మంగళవారం తెలిపారు. అయితే మరుసటి రోజు బుధవారం తాము విధుల్లో చేరడం లేదని సమ్మెలోనే పాల్గొంటామని జేపీఎస్‌లు తెలిపినట్లు ఎంపీడీఓ పేర్కొన్నారు.

ఉపాధి కూలీలకు పనులు కల్పించండి

కేతేపల్లి : ఉపాధిహామీ పథకంలో గ్రామాల్లో పనులు గుర్తించి కూలీలకు పనులు కల్పించాలని డీఆర్‌డీఓ కాళిందిని అధికారులను ఆదేశించారు. బుధవారం ఉపాధిహామీ పథకం నిర్వహణపై కలెక్టర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు కేతేపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ఆమె హాజరయ్యారు. అనంతరం అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. పల్లె ప్రకృతి వనాలతో పాటు, నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆమె వెంట ఏపీడీ శైలజ, ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాల్, ఏపీఓ సురేందర్ తదితరులు ఉన్నారు.

‘పది’లో మెరిసిన విద్యా కుసుమాలు


గుడపురి ప్రజ్వల 9.8 (నకిరేకల్ జెడ్పీ హైస్కూల్)

నకిరేకల్ : ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో నకిరేకల్ మండలంలోని ఓగోడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 18 మందికిగాను 14 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. నోములలో 21 మందికి 18 మంది, కడపర్తిలో 17 మందికి 15 మంది, తాటికల్‌లో 24 మందికి 19, మంగళపల్లిలో 9 మందికి ఏడుగురు, చందుపట్లలో 10 మందికి నలుగురు, నకిరేకల్ హైస్కూల్‌లో 144 మందికి 119 మంది, బాలికల హైస్కూల్‌లో 18 మందికి 12 మంది ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ మేకల నాగయ్య తెలిపారు. మండలంలోని గురుకుల బాలికల పాఠశాలకు చెందినవిద్యార్థిని జీ.హారిక 10 జీపీఏ, మైనార్టీ గురుకుల పాఠశాల కు చెందిన ఫాతీమా 10 జీపీఏ, నకిరేకల్ జెడ్పీ హైస్కూల్‌కు చెందిన గుడపురి ప్రజ్వల 9.8 జీపీఏ సాధించారని ఎంఈఓ తెలిపారు.

కేతేపల్లి మండలంలో 96.32 శాతం ఉత్తీర్ణత


వేములకొండ శివాని 9.7 జీపీఏ గుడివాడ హైస్కూల్

కేతేపల్లి : పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో మండలంలో 96.32 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో 9 ఉన్నత పాఠశాలలు, మోడల్‌స్కూల్, కేజీబీవీ, మూసీ బీసీ గురుకుల పాఠశాలతోపాటు మరో రెండు ప్రైవేటు ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల నుంచి 435 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 419 మంది ఉత్తీర్ణత సాధించారు. గుడివాడ, కాసనగోడు, కొత్తపేట, కేతేపల్లి, కొప్పోలు ఉన్నత పాఠశాలల విద్యార్థులు, మూసీ గురుకుల పాఠశాల, కొర్లపహాడ్ మోడల్ స్కూల్, కేతేపల్లి డీపాల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇనుపాములలో అత్యల్పంగా 75శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గుడివాడ హైస్కూల్ విద్యార్థిని వేములకొండ శివాని, కేతేపల్లి డీపాల్ పాఠశాల విద్యార్థిని డీకొండ ఐశ్వర్య 9.7 జీపీఏ సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలవగా, కొర్లపహాడ్ మోడల్ స్కూల్ విద్యార్థిని నందన ప్రణవి, మూసీ గురుకుల పాఠశాల విద్యార్థి బొడ్డుపల్లి యశ్వంత్, సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థిని పి.అశ్రితలు 9.5 జీపీఏ సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. చెర్కుపల్లి కేజీబీవీ విద్యార్థిని ముక్కి గౌతమి 9 జీపీఏ సాధించింది.

మోడల్ స్కూల్ విద్యార్థులు టాప్


చాపల ప్రవళిక 9.7జీపీఏ మోడల్ స్కూల్


మాదగోని శ్రావ్య 9.7జీపీఏ మోడల్ స్కూల్

మర్రిగూడ : పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో మర్రిగూడ మండలంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యార్థులు మండల టాపర్లుగా నిలిచారు. మోడల్ స్కూల్‌లో 98 మంది విద్యార్థులకు 83 మంది ఉత్తీర్ణత సాధించారు. 85 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ మోడల్ స్కూల్‌కు చెందిన చాపల ప్రవళిక, మాదగోని శ్రావ్య 9.7జీపీఏ, ఆర్.మహేష్‌బాబు 9.5 జీపీఏ సాధించి మండల టాపర్లుగా నిలిచారు. మర్రిగూడ మండల వ్యాప్తంగా పది ప్రభుత్వ, ఒక కస్తూరిబా, ఒక ప్రైవేట్ పాఠశాల (సెయింట్‌జోసఫ్ హైస్కూల్)లో మొత్తం 359 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 259 మంది పాస్ అయ్యారు. 72.43 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ గురువారావు బుధవారం తెలిపారు. మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థులను ఎంఈఓ గురువారావు, పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.శివస్వరూపరాణి, ఉపాధ్యాయులు అభినందించారు.

చిట్యాలలో 85.21 శాతం ఉత్తీర్ణత


మిర్యాల శ్రీనిధి 9.7 జీపీఏ నేరడ జెడ్పీహెచ్ఎస్

చిట్యాల: మండల వ్యాప్తంగా పదో తరగతి వార్షిక ఫలితాల్లో 85.21 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చిట్యాల మండల ఇన్‌చార్జ్ ఎంఈఓ నర్సింహ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల వ్యాప్తంగా 568 మంది విద్యార్థులకుగాను 484 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో నేరడ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని మిర్యాల శ్రీనిధి 9.7 జీపీఏ మండల ప్రథమ స్థానం, వెలిమినేడు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని అంతటి గ్రీష్మ 9.5 జీపీఏతో మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఎలికట్టె, ఏపూర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు వంద శాతం, నేరడ జెడ్పీహెచ్ఎస్‌లో 96 శాతం ఉత్తీర్ణత సాధించగా, అతి తక్కువగా 61.66 ఉత్తీర్ణత శాతాన్ని చిట్యాల జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు సాధించారు. చిట్యాలలోని గ్రీన్ గ్రోవ్ ప్రైవేటు పాఠశాల విద్యార్థి సీహెచ్.కార్తీక్ 10 జీపీఏ, కీర్తనరెడ్డి 9.8 జీపీఏ, సెయింట్ మేరీ విద్యార్థిని సుర్కంటి మహిత 9.8 జీపీఏ సాధించారు.

నల్లగొండ మండలంలో..

నల్లగొండ రూరల్ : నల్లగొండ మండలంలోని 10 హైస్కూళ్లలో కేవలం నర్సింగ్‌బట్ల హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని మధులతకు 9.5 జీపీఏ మినహా ఇతర హైస్కూళ్లలో 9 జీపీఏ దాటలేదు. ఖాజీరామారంలో 20 మంది విద్యార్థులకు 16 మంది ఉత్తీర్ణులయ్యారు. దండెంపల్లిలో ఏడుగురికి 5 మంది, మేళ్లదుప్పల పల్లిలో నలుగురికి నలుగురు, కంచనపల్లిలో 16 మందికి 12, దోమలపల్లిలో 51 మందికి 47 మంది, ముశంపల్లిలో 32 మంది విద్యార్థులకు 22 మంది, కొత్తపల్లిలో 24 మందికి 18 మంది విద్యార్థులు, అప్పాజీపేటలో 15 మందికి 10 మంది, నర్సింగ్‌బట్లలో 59 మందికి 57, పెద్దసూరారంలో 12 మందికి 12 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయినట్లు మండల విద్యాధికారి తెలిపారు.

తిప్పర్తి మండలంలో..


మారోజు శివ, 9.2 జీపీఏ, తిప్పర్తి మోడల్ స్కూల్


కాలే అనిత, 9 జీపీఏ, తిప్పర్తి మోడల్ స్కూల్

రామగిరి(నల్లగొండ): పదో తరగతి పరీక్ష ఫలితాల్లో తిప్పర్తి మండల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మండలంలో 8 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. 296 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 232 విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 78.3 శాతం ఉత్తీర్ణ సాధించారు. తిప్పర్తి మండలంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు 9 కంటే జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచారు. మోడల్ స్కూల్‌కు చెందిన మారోజు శివ 9.2 జీపీఏ, కాలే అనిత 9 జీపీఏ సాధించారు.

చండూరులో 87.92 శాతం ఉత్తీర్ణత

చండూరు : పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో చండూరు మండల పరిధిలో విద్యార్థులు 87.92 శాతం ఉత్తీర్ణత సాధించారు. గట్టుప్పల కేజీబీవీ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత, గట్టుప్పల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 97.83 శాతం ఉత్తీర్ణత సాధించారు. గట్టుప్పల హైస్కూల్‌కు చెందిన రిత్విక్ కుమార్ 10 జీపీఏ, చండూరు గీతా విద్యాలయంకు చెందిన రేణుక, దినేష్, రవి తేజలు 10 జీపీఏ, సన్‌షైన్ స్కూల్‌కు చెందిన నవ్య శ్రీ, సాయి చందన 10 జీపీఏ సాధించారు.

నార్కట్‌పల్లిలో 300 మంది ఉత్తీర్ణత

నార్కట్‌పల్లి : మండలంలో 331 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా వీరిలో 300 మంది ఉత్తీర్ణులయ్యారు. 168 మంది బాలురు 132 మంది బాలికలు ఉత్తీర్ణులయ్యారు. మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 90.63శాతం ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాశాఖాధికారులు తెలిపారు. మండలంలో నెమ్మాని ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని బి,మణి 9.5 జీపీఏ. నార్కట్‌పల్లి హైస్కూల్‌కు చెందిన జి. అక్షయ 9.5 జీపీఏ సాధించింది.

నాంపల్లిలో..


అంజలి, 9.5 మోడల్ స్కూల్ నాంపల్లి


దివ్య, 9.3 మోడల్ స్కూల్ నాంపల్లి

నాంపల్లి : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రం లోని తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు మండల ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచారు. పాఠశాలలో 95మంది విద్యార్థులకు 90 మంది ఉత్తీర్ణలయారు. మండల ప్రథమ స్థానంలో మన్నిపల్లి అంజలి 9.5 జీపీఏ, కామిశెట్టి దివ్య 9.3 జీపీఏ ద్వితీయ స్థానం సాధించారు. కస్తూరిబా గాంధీ పాఠశాలలో 33మంది విద్యార్థులకు 30 మంది ఉత్తీర్ణులయ్యారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 82మంది విద్యార్థులకు 62మంది ఉత్తీర్ణత సాధించారు. పసునూర్ ఉన్నత పాఠశాలలో 23 మంది విద్యార్థులకుగాను 18మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు ముష్టిపల్లి పాఠశాలలో ఆరుగురు విద్యార్థులు ఐదుగురు ఉత్తీర్ణత సాదించారు.

కట్టంగూర్ మండలంలో 74.58 శాతం ఉత్తీర్ణత


కె. శివాని 9.0, కట్టంగూర్ హైస్కూల్


కె. శ్వేత 9.0, పామనగుండ్ల హైస్కూల్

కట్టంగూర్ : ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. కట్టంగూర్, పామనగుండ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన కైరంకొండ శివాని 9.0, కొప్పు శ్వేత 9.0 జీపీఏ సాధించారు. మండలంలోని పది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కస్తూరిబా, ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన మొత్తం 354 మంది విద్యార్థులకుగాను 264 మంది పాసై 74.58 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎంఈఓ మేక నాగయ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆర్ జ్యోతి, రాధిక ఉపాధ్యాయులు అభినందించారు.

అంధుల పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని గొల్లగూడలో డ్యాబ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంధుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. 12 మంది పరీక్ష రాయగా అందరూ పాసయ్యారు. ఉత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులను డ్యాబ్ ప్రధాన కార్యదర్శి పానుగోటి చొక్కారావు అభినందించారు.

సాందీప్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ


శివమణి 10 జీపీఏ


మణికంఠ 10 జీపీఏ

నల్లగొండ : పట్టణంలోని సాందీప్ పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో ప్రతిభ కనబర్చారు. వి. శివమణి, డి. మణికంఠ 10 జీపీఏ సాధించగా 22 మంది 9 జీపీఏ సాధించారు. నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ గానూతల సత్యనారాయణరెడ్డి అభినందించారు.

ఏకలవ్య విద్యార్థుల ప్రతిభ


చాణుక్య 10 జీపీఏ


పి. శ్రీహర్షిత 10 జీపీఏ


ఐశ్వర్య 10 జీపీఏ


మౌనిక 10 జీపీఏ


అమృత్‌సాయి 10 జీపీఏ


సీహెచ్ శ్రీహర్షిత 10 జీపీఏ

నల్లగొండ : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఏకలవ్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. చాణుక్య, పి. శ్రీహర్షిత, ఐశ్వర్య, మౌనిక, అమృత్‌సాయి, సీహెచ్ శ్రీహర్షిత 10 జీపీఏ సాధించారు. 20 మంది 9.8 జీపీఏ, 13 మంది 9.7, 9 మంది 9.3, 12 మంది 9.2, ఐదుగురు 9.0 జీపీఏ సాధించారు. విద్యార్థులను పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి, మారం శ్రీనివాస్ అభినందించారు

శాలిగౌరారంలో 85.90 శాతం ఉత్తీర్ణత

శాలిగౌరారం : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలో 85.90 ఉత్తీర్ణత శాతం నమోదైంది. మండలంలోని 12 జడ్పీ ఉన్నత పాఠశాలలు, మోడల్‌స్కూల్, కేజీబీవీతో పాటూ ఒక ప్రైవేట్ పాఠశాల నుంచి మొత్తం 305 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 262 మంది ఉత్తీర్ణులయ్యారు. వల్లాలలోని ప్రభుత్వ మోడల్‌స్కూల్‌లో చదివిన శాలిగౌరారం మార్కెట్‌కాలనీకి చెందిన షేక్ అబ్దుల్‌హకీం 9.7 జిపిఏ సాధించి మండల టాపర్‌గా నిలిచారు. మండల కేంద్రంలోని కేజీబీవీకి చెందిన విద్యార్థిని చినపాక శృతి 9.3 జీపీఏ సాధించి మండలస్థాయిలో రెండో స్థానంలో నిలిచారు. మండలంలోని అడ్లూరు, ఆకారం, భైరవునిబండ, మనిమద్దె గ్రామాల జెడ్పీ ఉన్నత పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి.

ఎస్‌పీఆర్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ


రాచకొండ సహస్ర 10 జీపీఏ


గడగోని కావ్యశ్రీ 10 జీపీఏ

నల్లగొండ : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఎస్‌పీఆర్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన రాజకొండ సహస్ర, గడగోని కావ్యశ్రీ 10 జీపీఏ సాధించారు. మరో 10 మంది 9.8, 14 మంది 9.7, 9 మంది 9.5, 5గురు 9.3, 7గురు 9.2, 8మంది 9.0 జీపీఏ సాధించి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ హిమవంతరెడ్డి, డైరెక్టర్ వరప్రసాద్, ప్రధానోపాధ్యాయులు ఎం. అంథోనిలు అభినందించారు.

ఐశ్వర్య కుటుంబ సభ్యులకు పరామర్శ

నల్లగొండ టూటౌన్ : అమెరికాలోని టెక్సాస్‌లో దుండగుడు జరిపిన కాల్పుల్లో మరణించిన తాటికొండ ఐశ్వర్య కుటుంబ సభ్యులను బుధవారం హైదరాబాద్ సరూర్‌నగర్‌లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే ఎన్. భాస్కర్‌రావు పరామర్శించారు. ఐశ్వర్య తండ్రి నర్సిరెడ్డిని ఓదార్చి మనోధైర్యం కల్పించారు.

రైతుల నిరసన

నకిరేకల్ : ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి మద్దతు ధర కల్పించాలని కోరుతూ నకిరేకల్ మండలంలోని తాటికల్, చందుపట్ల ఐకేపీ కేంద్రాల వద్ద వైఎస్సార్ టీపీ నాయకులు బుధవారం నిరసన తెలిపారు. ఈసందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమ్ము శోభ మాట్లాడుతూ అకాల వర్షాలు కురుస్తున్నందున లారీలు, హమాలీల కొరత లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాచర్ల వెంకన్న పాల్గొన్నారు.

ఘనంగా పీవీరావు జయంతి


నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ : మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పీవీరావు 74వ జయంతి వేడుకలు మాల మహానాడు నల్లగొండ జిల్లా కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పీవీరావు చిత్రపటానికి మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు లకుమాల మధుబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. మాల మహానాడు నల్లగొండ నియోజకవర్గ అధ్యక్షుడు రొయ్య కిరణ్, జిల్లా ప్రచార కార్యదర్శి డిండి ప్రసాద్, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు చింతమల్ల పాండురంగయ్య, నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు లకుమాల లింగయ్య, నాయకులు సతీష్, గణేష్, మల్లేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పోతులూరి విఘ్నేశ్వర్‌రావు 74వ జయంతిని బుధవారం మండల కేంద్రంలో మాలమహానాడు మండల అధ్యక్షుడు నాగిళ్ల మారయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. శివ, ఈద అవినాష్, ఈద వెంకటేష్, శివరాజ్, చరణ్, యశ్వంత్‌లు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా

నల్లగొండ టౌన్: దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల పేర్లు కేసీఆర్ బయటపెట్టాలని ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జ్ ఆడెపు నాగార్జున మాదిగ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బకరం శ్రీనివాస్‌మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు. దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడుతున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం బోడ సునీల్ మాదిగ, మేడి శంకర్, కొమిరె స్వామి, మడుపు శ్రీనివాస్, బొజ్జ దేవయ్య, కమలమ్మ, మోషు, గార్లపాటి ప్రసాద్, నాగరాజు, వెంకన్న , అర్జున్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చిట్యాల : మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ మంకాల నరేష్ ఇటీవల ప్రమాదానికి గురయ్యాడు. అతడి వైద్య చికిత్సకు ఆ గ్రామ ట్రాక్టర్స్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు రూ.82 వేలను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు బుట్టి పురుషోత్తం, కార్యదర్శి కాటం సత్తయ్య, ఉపాధ్యక్షుడు కూరకుల కృష్ణ, సహాయ కార్యదర్శి కూరాకుల శివ, దాసరి రాజు, కూరాకుల అనిల్ పాల్గొన్నారు.

సత్తా చాటిన ప్రేరణ స్కూల్ విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న ప్రేరణ స్కూల్ యాజమాన్యం

నల్లగొండ : పదో తరగతి ఫలితాల్లో దేవరకొండ రోడ్డులోని ప్రేరణ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. కె. మణిస్విని 10 జీపీఏ సాధించి మొదటి స్థానంలో నిలువగా సమీర, సీహెచ్ మనిస్విని, ఆర్ నాగతేజ , శ్రావ్యలు 9.8 జీపీఏ సాధించారు. 44 మంది విద్యార్థులు 9 జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతిభ చాటిన ది మాస్టర్ స్కూల్ విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న ది మాస్టర్ స్కూల్ ఉపాధ్యాయులు

నల్లగొండ : పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలో గల ది మాస్టర్స్ హైస్కూల్ విద్యార్థులు పది పరీక్షల్లో ప్రతిభ కనబరిచారు. డి. శ్రీరూప, నిఖిత 10 జీపీఏ సాధించారు. పి. ప్రణమ్య 9.8 జీపీఏ సాధించింది. సీహెచ్ గీత 9 .7 జీపీఏ సాధించగా 16 మంది విద్యార్థులు 9.0 జీపీఏ సాధించారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ పి జాన్‌రెడ్డి, ఎండీ ఫయాజ్, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, ఏ ప్రభాకర్‌లు అభినందించారు.

న్యూస్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న న్యూస్ స్కూల్ యాజమాన్యం

నల్లగొండ : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో పట్టణంలోని యాటకన్నారెడ్డి కాలనీలో గల న్యూస్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ఐదుగురు 10 జీపీఏ సాధించగా 34మంది 9.0 జీపీఏ, 34 మంది 8.8 జీపీఏ సాధించి నూటికి నూరు శాతం ఫలితాలు సాధించారు. ఎం. భవిత, సీహెచ్ నేహలత, ఎం. అశోక్, ఆర్ చరణ్‌తేజ్, వి. రాహుల్‌లు 10 జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెండ్ గంట్ల అనంతరెడ్డి విద్యార్థులను అభినందించారు. ట్రస్మా అధ్యక్షుడు యానాల ప్రభాకర్‌రెడ్డి, ట్రస్మా పట్టణ అధ్యక్షుడు అజీజ్, ప్రిన్సిపాల్ పద్మ, అలుగుబెల్లి తిరుమల్‌రెడ్డి, ఫాతిమ, కార్తీక్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు పెంచాలి


వినతిపత్రం అందజేస్తున్న పల్లా దేవేందర్‌రెడ్డి

నల్లగొండ టౌన్ : నల్లగొండ మెడికల్ కళాశాలతోపాటు హాస్టల్‌లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులు, శానిటేషన్ కార్మికుల ఏజెన్సీ టెండర్లను వెంటనే పూర్తి చేసి కార్మికుల వేతనాలు పెంచాలని కోరుతూ బుధవారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి ఏఐటీయూసీ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి కార్మికుల వేతనాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ రాజకుమారికి సూచించారు. యూనియన్ నాయకులు ఎస్కే జమీర్, సైదిబాబు, ఎండీ జకీర్, అండాలు, విజయ, ఉమా, రేణుక, కవిత, చంద్రమ్మ, లక్ష్మి, శిల్ప, కృష్ణవేణి, సరిత, స్వర్ణలత, కనకలక్ష్మి, కరుల, ఇద్దమ్మ, మంగమ్మ, అన్నపూర్ణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

నల్లగొండ టౌన్ : వీఓఏల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ నాయకులు బుధవారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చినపాక లక్ష్మీనారాయణ, దండెంపల్లి సత్తయ్య, గణేశ్, సత్యనారాయణ, నర్సింహ, కోటిరెడ్డి, వసంత, మంగమ్మ, నాగరాజు, మల్లయ్య, రమణ, సంధ్య, అనిత, నాగమ్మ పాల్గొన్నారు.

వంట పాత్రలు అందజేత

చిట్యాల : ఉరుమడ్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్య యాదవ్ ఆ గ్రామ యాదవ సంఘానికి సమకూర్చిన వంట పాత్రలను నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ, సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఉయ్యాల లింగయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజుగౌడ్, కార్యదర్శి దోటి భిక్షం, గుత్తా అమరేందర్‌రెడ్డి, సుంకరబోయిన నర్సింహ, సాగర్ల భిక్షం, ఐతరాజు వెంకన్న, యానాల పురుషోత్తంరెడ్డి, భిక్షం పాల్గొన్నారు.

ఉప సర్పంచ్‌పై నెగ్గిన అవిశ్వాసం

శాలిగౌరారం : మండలంలోని జాలోనిగూడెం ఉప సర్పంచ్ కడారి మాధవిపై అవిశ్వాస పరీక్షను బుధవారం నల్లగొండ ఆర్డీఓ జయచంద్రారెడ్డి సమక్షంలో నిర్వహించారు. సర్పంచ్‌తోపాటూ 8 మంది వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఓటింగ్‌కు సర్పంచ్ తోపాటు ఆరుగురు వార్డుసభ్యులు హాజరు కాగా ఉప సర్పంచ్, మరో వార్డు సభ్యుడు గైర్హాజరయ్యారు. అవిశ్వాసానికి అనుకూలంగా సర్పంచ్ తోపాటు ఆరుగురు వార్డుసభ్యులు మొత్తం ఏడుగురు మద్దతు తెలిపారు. దీంతో ఉప సర్పంచ్ కడారి మాధవిపై ప్రవేశపెట్టిన అవిశ్వాసం నెగ్గినట్లు ఆర్డీఓ ప్రకటించారు. గ్రామంలో ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ సతీష్ నేతృత్వంలో బందోబస్తు నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ లక్ష్మయ్య, ఎంపీఓ సుధాకర్, ఆర్ఐ నవీన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు మృతి

మర్రిగూడ : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు యాచారం రమేష్(38) అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ నల్ల యాదయ్య, దళితబంధు జిల్లా కమిటీ సభ్యుడు లపంగి నర్సింహ బుధవారం రమేష్ మృతదేహానికి నివాళులర్పించారు

అభివృద్ధిలో దూసుకెళ్తున్న తెలంగాణ


శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కట్‌పల్లి : తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తోందని జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం నార్కట్‌పల్లి మండలం శేరిబాయిగూడెం, కొండపాకగూడెం, చిన్న నారాయణపురం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు వారు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, సర్పంచులు అలుగుబెల్లి ఇందిర సత్తిరెడ్డి, మల్లేష్, కొత్త నర్సింహ, మేడి పుష్పలతశంకర్, గంట్ల నర్సిరెడ్డి తదితరులున్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నార్కట్‌పల్లి మండలంలోని 119 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సైదులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

చిట్యాలలో అన్నదానం

చిట్యాల : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఆయన అభిమానులు చిట్యాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్ డే కేక్‌ను నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేమల వీరేశం కట్ చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, సర్పంచ్‌లు కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, అద్దెల నర్సిరెడ్డి, దేశబోయిన మల్లమ్మ పాపయ్య, ఎంపీటీసీ పెద్దబోయిన సత్తయ్య, ఆర్ఎస్ఎస్ మండల కోఆర్డినేటర్ అద్దెల లింగారెడ్డి పాల్గొన్నారు.